శివయ్య సన్నిధిలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

దోర్నకల్/మరిపెడ ఫిబ్రవరి 15(నినాదం): మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎంతటి నిరాడంబరమైన మనిషో నేడు కురవి వీరభద్ర స్వామి గుడిలో మరోసారి కనిపించింది. మహాశివరాత్రి పూజలు ముగించుకున్నాక, సత్యమ్మ ఆలయ ప్రాంగణంలో ఉండగా అక్కడ పిల్లలు ఆడుకునే చిన్న సన్నాయి (బూర) కనిపించింది. వెంటనే సత్యమ్మ ఏమాత్రం మొహమాట పడకుండా..మైకును పట్టుకుని కాసేపు సరదాగా ఊదుతూ అందరి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు. ఆమె సందడి చూసి చుట్టూ ఉన్న నాయకులు, జనం కూడా ఎంతో సంబరపడిపోయారు. రాష్ట్రస్థాయిలో మంత్రిగా పనిచేసిన అనుభవం, గంభీరమైన రాజకీయ హోదా ఉన్నప్పటికీ.. వాటన్నింటినీ పక్కనపెట్టి, సామాన్య ఆడబిడ్డలా ఆ తూత్రమైకుని పట్టుకుని ఆమె చేసిన ఈ సరదా పని చూసి తన వెంట ఉన్న నాయకులు అయిలి నరహరి గౌడ్,బోడ శ్రీను నాయక్, గూగులోతు నెహ్రూ నాయక్ బాదే నాగన్న బానోతు భద్రు జీవన్ ఇరుగు వెంకన్న,కురవి సర్పంచ్ బదావత్ లక్ష్మీరాజు నాయక్,రేకుల తండా సర్పంచ్ వినోద్ మరియు ఇతర నేతలు మురిసిపోయారు.

కాంగ్రెస్ గెలుపుపై ఆశ్చర్యం ఎందుకు..?

అభివృద్ధి కోసమే అధికార పార్టీకి పట్టం

పట్టణాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం): రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపొందినంత మాత్రాన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని, అధికారంలో ఉన్న ఆపార్టీకి ఓట్లు వేస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావించి ఓట్లు వేశారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన సందర్భంగా ఆయన స్పందించారు. అధికారంలో వున్నప్పుడు బీఆర్ఎస్ కూడా ఇదే కోవాలో ఓట్లు పచ్చాయని, ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గెలిచినంత మాత్రాన గొప్పగా ప్రచారం చేసుకోవడం, ఆర్భాటం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటివరకు రెండు సంవత్సరాలు గడిచినా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. రైతు భరోసా, ఆసరా పెన్షన్ పెన్షన్లు రెట్టింపు, ఆడపిల్ల వివాహానికి తులం బంగారం, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయని ఆయన మండిపడ్డారు. ఉచిత ఆరోగ్య పథకాలలో ఒక్క పథకం తప్ప మిగతా పథకాలకు పంగనామాలు పెట్టిందని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పుణ్యం వల్ల రాష్ట్రానికి వేలాది కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు మంజూరు చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిర్వీర్యం చేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. రేషన్ షాపుల ద్వారా బియ్యం ఎవరు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అంతేకాక గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే అట్టి నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఆ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్న విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పట్టణ మున్సిపాలిటీల అభివృద్ధి విషయంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, రోడ్డు వెడల్పు పనుల వంటి అభివృద్ధి పనులకు బిజెపి ప్రభుత్వం నిధులు ఇస్తున్న సంగతి నిజం కాదా? బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన నిధుల వల్లనే వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులకు పట్టణాలకు, గ్రామాలకు మంజూరు చేయలేదని మున్నూరు రవీందర్ తీవ్రంగా ఆరోపించారు.ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతుంటే ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిన ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పట్టణాలలోని, గ్రామాలలోని ప్రజలకు మౌలిక వసతులు, ప్రజా సమస్యలను, రైతు సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి పూజలు, శంకుస్థాపనలు తప్ప అభివృద్ధి ముందుకు సాగడం లేదని, సమీకృత గురుకులాల నిర్మాణాల పేరుతో రూ.6600 కోట్ల దోపిడికి రాష్ట్రం గురి కాలేదా..? విర్ర వీగిన కెసిఆర్ కు పట్టిన గతే నేనె రాజు.. నేనే మంత్రి అంటున్న నీకు పడుతుందని ఆయన మండిపడ్డారు.

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

- **భోగ్ బండార కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

మిర్యాలగూడ ఫిబ్రవరి 15 (నినాదం): మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆదివారం బంజార ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ప్రత్యేక పూజల చేశారు. అనంతరం బంజారా ఉద్యోగులతో కలిసి భోగ్ బండార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్, గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలాజీనాయక్, ఎం ఈ ఓ లు రవి నాయక్ వెంకన్న నాయక్, మండల విద్యాధికారి, మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, టీజీ యుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సైదులు నాయక్, జిల్లా అధ్యక్షులు కృష్ణకాంత్ నాయక్, యాద్గారి పల్లి హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర నాయకులు భీమ్లా నాయక్ కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. రమణీయం

శివపార్వతుల కళ్యాణం

కోరుట్ల, ఫిబ్రవరి 15 (నినాదం): కమనీయం..రమణీయంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆదివారం కోరుట్ల పట్టణ ఝాన్సీ రోడ్ లో వెలసిన త్రిశక్తి మాత దేవాలయంలో శివరాత్రి పండుగ పర్వదిన వేడుకల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవశీ కన్నుల పండుగ నిర్వహించారు. శివ పార్వతులను కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లోని హనుమాన్ ఆలయం నుండి మేళ తాళాలు, మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి కళ్యాణాన్ని కన్నుల పండువ గా నిర్వహించారు. ప్రతియేటా నిర్వహించినట్లుగా ఈ యేటా శివపార్వత కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం సోమవారం అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సిద్దిపేట చాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట, ఫిబ్రవరి 15 (నినాదం) : చాత్తాద శ్రీవైష్ణవ సంఘం సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి టి. సురేందర్, సహాయ ఎన్నికల అధికారి ఎల్. సంపత్ కుమార్ పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో సిద్దిపేట నియోజక వర్గ అధ్యక్షుడిగా హరిపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వింజమూరి వేణు, ఆర్థిక కార్యదర్శిగా కొండ సంపత్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రామానుజం శ్రీనివాస్, కొండ శ్రీదేవి ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శిగా తిరుణహరి ప్రశాంత్, సాంప్రదాయ కార్యదర్శిగా తిరువాయిమూడి వర్ధన్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీపేరుంబూదురు దయాకర్, పరాంకుశం శ్రీధర్, హరిపురం శ్రీధర్, నెమలికొండ దామోదర్, హరిపురి ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఎన్నికలు శాంతియుతంగా మరియు పారదర్శకంగా నిర్వహించబడ్డాయని ఎన్నికల అధికారులు తెలిపారు. కొత్త కమిటీ సంఘ అభివృద్ధి, సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేకపూజలు

సిద్దిపేట, ఫిబ్రవరి 15 (నినాదం): సంగునూరు మండలం గట్లమల్యల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు వంగ రాజేశ్వర్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక శక్తిని, మనోబలాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని తెలిపారు.

'నేడు' ప్రజావాణి కార్యక్రమం రద్దు

సిద్దిపేట, ఫిబ్రవరి15 (నినాదం): మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక కార్యక్రమంలో అధికారులు పాల్గొంటారు నేడు కలెక్టరేట్ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిర్వహించడం లేదన్నారు కె హైమావతి ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ కు రాకూడదని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

చింతపల్లి, ఫిబ్రవరి 15 (నినాదం): మండలంలోని వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినం ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గడియ గౌరారం , తీదేడు, వింజమూరు, కురుమేడు, చింతపల్లి, తదితర గ్రామాల్లో శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గడియ గౌరారం లో శ్రీ మల్లికార్జున స్వామి , శ్రీ భ్రమరాంబికా మాతల కళ్యాణ మహోత్సవాన్ని సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ ఎదుళ్ళ ప్రియాంక గిరిధర్ రావు లు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289
రిజిస్టర్డ్ ఆఫీస్: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం (EPS మినహా రూ. లక్షలలో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర					ఏకీకృత				
		త్రైమాసికపు ముగింపు		తొమ్మిది నెలల ముగింపు		సంవత్సరపు ముగింపు	త్రైమాసికపు ముగింపు		తొమ్మిది నెలల ముగింపు		సంవత్సరపు ముగింపు
		31-12-2025	31-12-2024	31-12-2025	31-12-2024	31-03-2025	31-12-2025	31-12-2024	31-12-2025	31-12-2024	31-03-2025
		ఆడిట్‌కానివి	ఆడిట్‌కానివి	ఆడిట్‌కానివి	ఆడిట్‌కానివి	ఆడిట్‌అయినవి	ఆడిట్‌కానివి	ఆడిట్‌కానివి	ఆడిట్‌కానివి	ఆడిట్‌కానివి	ఆడిట్‌అయినవి
1	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర)	50,584.47	9,082.92	65,555.47	31,278.84	44,992.45	50,584.47	9,082.92	65,555.47	31,278.84	44,992.45
2	ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము)	5,992.33	(201.97)	5,037.64	(1,193.68)	(4,061.78)	4,919.21	(202.00)	4,529.33	(1,193.71)	15,133.33
3	ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	218,837.64	(201.97)	217,882.95	(3,681.08)	(6,879.61)	217,869.09	(197.03)	217,473.07	(3,480.21)	12,389.21
4	ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	216,677.04	(201.97)	215,722.35	(3,681.08)	(6,879.61)	215,708.49	(197.03)	215,312.47	(3,480.21)	12,389.10
5	ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం ((ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత))	216,217.79	(242.25)	216,313.47	(3,883.11)	(7,361.60)	215,687.69	(306.33)	215,249.97	(3,808.09)	11,862.45
6	ఈక్విటీ వాటా మూలధనం	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97	3,743.97
7	రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్‌అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా				-	(151,035.37)					(147,405.26)
8	ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 2/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన మరియు కొనసాగకపోయిననూ) - బేసిక్ & డైల్యూడెట్	115.75	(0.11)	115.24	(1.97)	(3.68)	115.23	(0.28)	115.02	(2.03)	6.62

గమనికలు:
పైన తెలిపిన సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా (www.nse-india.com / www.bseindia.com) మరియు కంపెనీల వెబ్‌సైట్ అనగా www.gayatri.co.in వద్ద కూడా లభ్యమగును. క్రింద అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా దీనిని యాక్సెస్ చేయవచ్చును.

బోర్డు వారి ఆదేశానుసారం
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కొరకు
టి.వి. సందీప్ కుమార్ రెడ్డి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00005573

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2026

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN : L18100TG2007PLC053831
నమోదిత కార్యాలయం : 1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్ పి రోడ్, సికింద్రాబాద్, టి.జి.-500 003, కార్పొరేట్ కార్యాలయం : ఎ-101, కన్హా అపార్ట్‌మెంట్, 128, చావోని, కటోల్ రోడ్, నాగపూర్- 440 013 ఎం.హెచ్. టెలి. నెం.040 27813360, 0712-2591072, ఇ-మెయిల్ : samba.ngp@gmail.com, వెబ్‌సైట్ : www.suryaamba.com

31 డిసెంబర్ 2025 నాటి త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో, ఒక షేర్ డేటా మినహా)

వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సంవత్సర ముగింపు
	31-12-2025 (ఆడిట్ కానివి)	30-09-2025 (ఆడిట్ కానివి)	31-12-2024 (ఆడిట్ కానివి)	31-12-2025 (ఆడిట్ కానివి)	31-12-2024 (ఆడిట్ కానివి)	31-03-2025 (ఆడిట్ అయినవి)
ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరము)	4,949.56	5,787.79	5,565.57	15,997.79	16,001.86	21,539.66
ప్రస్తుత కాలముకు లాభము (పన్ను, అసాధారణ మరియు/ లేదా మినహాయించిన ఐటమ్స్‌కు పూర్వము)	124.93	102.55	130.36	308.71	177.76	284.97
పన్ను తరువాత ప్రస్తుత కాలముకు లాభము	92.33	79.34	96.13	232.72	33.57	117.29
ప్రస్తుత కాలమునకు సమగ్ర ఆదాయం పన్ను తరువాత (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత))	93.61	80.62	91.01	236.55	18.30	122.37
పెయిడ్ -అప్ ఈక్విటి షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10)	293.19	293.19	293.19	293.19	293.19	293.19
రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) & క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు	-	-	-	-	-	5,981.66
ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) (రూపాయలలో)						
(ఎ) బేసిక్	3.15	2.71	3.28	7.94	1.14	4.00
(బి) డైల్యూటెడ్	3.15	2.71	3.28	7.94	1.14	4.00

* రిపోర్టింగ్ కాలము కొరకు ఎటువంటి మినహాయించిన మరియు అసాధారణ ఐటమ్స్ ఏమి లేవు.

గమనికలు:
1) కంపెనీ యొక్క 31 డిసెంబర్, 2025 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్స్ చేసి మరియు 14 ఫిబ్రవరి, 2026న జరిగిన కంపెనీ యొక్క బోర్డు సమావేశంలో ఆమోదించడమైనది. కంపెనీ యొక్క 31 డిసెంబర్, 2025 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు స్వతంత్ర ఆర్థిక ఫలితాలను సవరించకుండా పరిమిత సమీక్షా రిపోర్టును చట్టబద్ధ ఆడిటర్లు జారీ చేసినట్లు కంపెనీ నిర్ధారించినది.
2) క్రితం కాలానికి సంబంధించిన ఫిగర్లను ప్రస్తుత కాలంలో దాఖలు చేయుటకు అనుగుణంగా అవసరమని భావించిన విధంగా రీగ్రూప్ చేయబడినది.
3) పైన తెలిపిన వివరమైన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల సారాంశం సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. వివరణాత్మక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా www.suryaamba.com మరియు స్టాక్ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ (www.bseindia.com) లో లభించును.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరపున
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN : 00013314

తేది: 14.02.2026
ప్రదేశం: సికింద్రాబాద్

అట్టహాసంగా ముగిసిన సాదాత్ నజీర్ ఫ్రెండ్షిప్ కప్ క్రికెట్ టోర్నమెంట్

సిద్దిపేట, ఫిబ్రవరి 15 (నినాదం): గత నెల రోజుల నుండి సిద్దిపేట మినీ స్టేడియం జరుగుతున్న సాదత్ నజీర్ ఫ్రెండ్ షిప్ కప్ -2026 క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. ప్లాటినం, గోల్డ్, సిల్వర్ కప్ లాంటి మూడు విభాగాల్లో మ్యాచులు నిర్వహించారు. జిల్లా నుండి దాదాపు 12 క్రికెట్ టీంలు భాగస్వాములయ్యాయి. నెల రోజుల పాటు జరిగిన లీగ్ మ్యాచుల్లో పలువురు విజేతలుగా నిలిచిన మూడు ఫైనళ్లు నిర్వహించారు. గోల్డ్ కప్ లో మూన్ స్టార్ గెలువగా, సిల్వర్ కప్ లో క్రికెట్ హాలిక్స్ గెలిచారు. ఇక ప్లాటినం కప్ లో ఫైనల్లో ప్రైమ్ కేర్ హాస్పిటల్, అంజనీ 11 టీంలు ఫైనల్ కి చేరాయి. హోరా హోరిగా సాగిన మ్యాచ్ లో గెలిచారు.ఈ సందర్భంగా ఆర్గనైజర్ జమ్మూ ఖాన్ మాట్లాడుతూ సిద్దిపేట ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాదత్ నజీర్ ఆధ్వర్యంలో సాదత్ నజీర్ ఫ్రెండ్షిప్ కప్ - 2026 నిర్వహించమన్నారు. గత నెల రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా కొనసాగిందన్నారు. సిద్దిపేట ఫౌండేషన్ ద్వారా కుల మతాలకు అతీతంగా సాదత్ నజీర్ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారూ. చదువులో రానిస్తున్న వారికి స్కాలర్షిప్ లు, పేద యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం, పేద,ఒంటరి, విడోన్ మహిళలకు ప్రత్యేక పెన్షన్స్, పేదలకు హెల్త్ కేర్, లాంటి అనేక విభాగల్లో సేవలను అందిస్తున్నారన్నారు. త్వరలోనే మరిన్ని సేవలు విస్తరించడానికి అయన ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. యువతకు జాబ్ మేళాలు, కుల మతాలకు అతీతంగా హెల్త్ కేర్ పై ప్రత్యేకంగా పలు కార్యమాలు

రూపొందించనున్నారని సిద్దిపేట ఫౌండేషన్ సిద్దిపేట ఇంచార్జి లేయిఖ్ ఉంటారని తెలిపారు. అందులో భాగంగానే సిద్దిపేట నుండి రంజీలకీ సెలెక్ట్ అయి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్న క్రికెట్ ప్లేయర్స్ ఆఫ్రాజ్, ఆఫ్రిది, అబ్రర్ లాంటి క్రీడాకారుల ప్రోత్సాహం కొరకు సిద్దిపేట మినీ స్టేడియం లో టోర్నమెంట్ నిర్వహించరన్నారు. సిద్దిపేట క్రీడాకారులను ప్రోత్సాహిం చేందుకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధతో రూపొందించిన క్రికెట్ స్టేడియం అద్భుతంగ ఉంద న్నారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేజ కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ విజయవంతం అవ్వడానికి సహకరించిన మిగతా ఆర్గనైజర్స్ అజర్, మెహెరాజ్, ఖాజలకు, అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్, చంద్రగిరి నగర్ లో వెలసిన శివాలయాలను మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి దర్శించుకుని మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేక కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమిరి శ్యామ్ ,గోపి యాదవ్ , సిహెచ్ సైదులు,రాజారెడ్డి, ప్రవీణ్ చారి,మహేష్ ,ప్రసాద్ , అజయ్ రెడ్డి, నిర్మల్ కుమార్, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, విజయ్ కుమార్, శివకుమార్ ముదిరాజ్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర కళ్యాణం

మహాదేవపూర్, ఫిబ్రవరి 15 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు సాయంత్రం 5గంటల 30 నిమిషాలకు ఆలయ అర్చకుడు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఉమామహేశ్వర కళ్యాణాన్ని కనుల పండుగ గా నిర్వహించారు. ఉమామహేశ్వర కళ్యాణాన్ని స్థానిక భక్తులు తిలకించి పునీతులయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి రమా దంపతులు పుస్తె మట్టలను బహుకరించారు ఈ కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గండి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 15 (నినాదం): గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ గండి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తెల్లవారుజాము నుంచే ప్రజలు, భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో శివుడిని దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. గండి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిట లాడింది.అనంతరం గిరిజా కళ్యాణం, గణపతి హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంల